రాజప్రముఖ్ పదవికి రాజీనామా చేసిన చివరి నిజాం ?

(ఏప్రిల్ 13 తరువాయి)

22. పెద్దమనుషుల ఒప్పందంలో పేర్కొన్న అంశాలకు సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.
1) మిగులు నిధులను రెండు ప్రాంతాల అభివృద్ధికి సమానంగా ఖర్చు చేయాలి
2) తెలంగాణ అభివృద్ధి కోసం ప్రాంతీయ మండలి ఏర్పాటు
3) ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవుల్లో ఒకటి తెలంగాణకు కేటాయించాలి
4) ఉద్యోగ నియామకాల్లో ముల్కీ నిబంధనలు పాటించాలి
ఎ) 1, 2, 3 సరైనవి బి) 1, 3, 4 సరైనవి
సి) 2, 3, 4 సరైనవి
డి) పైవన్నీ సరైనవే **జవాబు : సి**

వివరణ : రాష్ట్రానికి సంబంధించిన కేంద్ర, రాష్ట్ర సాధారణ పరిపాలనా వ్యయం ఆంధ్ర, తెలంగాణ జనాభా నిష్పత్తి ప్రకారం భరించాలి, ముఖ్యంగా తెలంగాణ మిగులు నిధులు ఈ ప్రాంత అభివృద్ధికే కేటాయించాలి. ఐదు సంవత్సరాల వరకు ఈ ఏర్పాటు ఉండాలి. ఈ తరువాత తెలంగాణ శాసన సభ్యులు కోరిన పక్షంలో ఈ గడువును మరో ఐదు సంవత్సరాలు పొడిగించవచ్చు.

2. రాష్ట్ర శాసనసభలో తెలంగాణ సభ్యులు నిర్ణయించిన విధంగానే మధ్య నిషేధం అమలు చేయాలి.
3. తెలంగాణలో ఉన్నత విద్యా సౌకర్యాలు తెలంగాణ వారికే లభించేలా చేయడంతో పాటు ఆ సౌకర్యాలను ఇంకా మెరుగుపరచాలి. లేకపోతే సాంకేతికత విద్యతో సహా అన్ని విద్యాలయాల్లోను మూడో వంతు తెలంగాణ విద్యార్థులకు కేటాయించాలి.
4. ఏకీకరణ కారణంగా, ఉద్యోగాలు తగ్గించాల్సి వస్తే ఆ తగ్గింపు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి.
5. ముమ్ముందు రాబోయే ఉద్యోగాలు రెండు ప్రాంతాల జనాభా ప్రాతిపదికపై ఉండాలి.
6. ఐదేళ్ల పాటు తెలంగాణలో పరిపాలన, న్యాయశాఖల్లో ఉర్దూ భాషకున్న స్థానం కొనసాగాలి. తరువాత ప్రాంతీయ మండలి ఈ అంశాన్ని చర్చించి, అవసరమైతే సవరించవచ్చు. ఉద్యోగాల్లో చేర్చుకొనే ముందు తెలుగు భాష వచ్చి తీరాలనే నిబంధన విధించరాదు. ఉద్యోగంలో చేరిన రెండేళ్లలోగా తెలుగు నేర్చుకోవాలనే నియమం ఉండవచ్చు.
7. తెలంగాణలో జనాభా నిష్పత్తి ప్రకారం నిర్ణయించిన ఉద్యోగాల్లో చేరడానికి అభ్యర్థులు ఆ ప్రాంతంలో 12 ఏళ్ల నివాసం ఉండాలి.
8. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఒక ప్రాంతీయ సంఘం ఉండాలి.
9. తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల అమ్మకం, ప్రాంతీయ సంఘం ఆధీనంలో ఉండాలి.
10. ఈ ప్రాంతీయ సంఘంలో 20 మంది సభ్యులు ఉండాలి. తెలంగాణలోని తొమ్మిది జిల్లాల ప్రతినిధులుగా తొమ్మిది మంది శాసన సభ్యులను శాసన సభ ఎన్నుకోవాలి. శాసనసభలోని తెలంగాణ సభ్యులు పార్లమెంట్ నుంచి గానీ, అసెంబ్లీ నుంచి గానీ, ఆరుగురు సభ్యులను ఎన్నుకొంటారు.
   ▸▸ ముఖ్యమంత్రి, స్పీకర్ మినహా తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రులంతా ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.
11. ప్రాంతీయ సంఘాన్ని రాజ్యాంగంలోని 371 ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి నియమిస్తారు. అందువల్ల ఇది చట్టబద్ధ సంస్థ. ప్రణాళిక రచన, అభివృద్ధి వ్యవహారాలు, నీటి పారుదల, ఇతర వ్యవసాయ పథకాలు, పారిశ్రామికాభివృద్ధి, తెలంగాణలో ఉద్యోగాలు, ప్రజారోగ్యం, మద్యపాన నిషేధం అంశాలను ప్రాంతీయ సంఘం పరిశీలించి సముచిత నిర్ణయాలు తీసుకొంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించొచ్చు. ఈ ఏర్పాటు మధ్యలో, మరో ఒప్పందం లేకపోతే సమీక్ష పది సంవత్సరాల తరువాత జరుగుతుంది.
12. మంత్రివర్గ నిర్మాణంలో ఆంధ్రప్రాంతం నుంచి 60 శాతం, తెలంగాణ ప్రాంతం నుంచి 40 శాతం ఉండాలి. తెలంగాణ ప్రాంతం నుంచి ఒక ముస్లిం మంత్రి కూడా ఉండాలి.
13. ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే, ఉపముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలి. తెలంగాణ వ్యక్తి ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్రణాళికాభివృద్ధి, వాణిజ్య, పారిశ్రామిక శాఖల్లో కనీసం రెండైనా తెలంగాణ వారికి ఇవ్వాలి.
14. హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు 1962 వరకు తెలంగాణకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీ ఉండాలని కోరుకున్నారు. దీనికి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యంతరం తెలుపలేదు.

23. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత ఏర్పడ్డ మొదటి మంత్రివర్గం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.
1) నీలం సంజీవ రెడ్డి – ముఖ్యమంత్రి, జనరల్ అడ్మినిస్ట్రేషన్, హోం, ప్లానింగ్, రవాణా
2) కే వీ రంగారెడ్డి – రెవెన్యూ శాఖ
3) కళా వెంకట రెడ్డి – ఆర్థిక శాఖ, అమ్మకం పన్నులు, భూ సంస్కరణలు
4) జే వీ నర్సింగ రావు – విద్యుచ్ఛక్తి, నీటి పారుదల
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 4 సరైనవి డి) పైవన్నీ సరైనవే
జవాబు : డి

వివరణ : నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి, సాధారణ పరిపాలన, హోం, ప్రణాళిక, రవాణా శాఖలను నిర్వహించారు. కె.వి. రంగారెడ్డి రెవెన్యూ శాఖ బాధ్యతలు నిర్వర్తించారు. కళావెంకట రెడ్డి ఆర్థిక, అమ్మకపు పన్నులు, భూ సంస్కరణల శాఖను పర్యవేక్షించారు. జేవీ నర్సింగరావు విద్యుత్ నీటి పారుదల శాఖలను చూసేవారు.

24. కింది వాక్యాలను పరిశీలించండి.
1) నాగార్జున్ సాగర్ – దీని సామర్థ్యం 811 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ అవతరణ కంటే ముందే, ఎడమ కాలువ ద్వారా హైదరాబాద్ (తెలంగాణ) రాష్ట్రానికి 132 టీఎంసీలు, కుడి కాలువ ద్వారా ఆంధ్రరాష్ట్రానికి మరో 132 టీఎంసీల నీటిని అందించాలనే నిర్ణయం జరిగింది.
2) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎడమ కాలువ లెవెల్స్, అలైన్‌మెంట్స్‌లో మార్పులు చేసి దాని సామర్థ్యాన్ని 132 నుంచి 106 టీఎంసీలకు అక్రమంగా తగ్గించటమే కాకుండా ఈ కాలువను ఆంధ్ర ప్రాంతంలోకి పొడిగించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : నాగార్జున్ సాగర్ – దీని సామర్థ్యం 811 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ అవతరణ కంటే ముందే, ఎడమ కాలువ ద్వారా హైదరాబాద్ (తెలంగాణ) రాష్ట్రానికి 132 టీఎంసీలు కుడి కాలువ ద్వారా ఆంధ్రరాష్ట్రానికి మరో 132 టీఎంసీల నీటిని అందించాలనే నిర్ణయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎడమ కాలువ లెవెల్స్, అలైన్‌మెంట్స్‌లో మార్పులు చేసి దాని సామర్థ్యాన్ని 132 నుంచి 106 టీఎంసీలకు అక్రమంగా తగ్గించడమే కాకుండా ఈ కాలువను ఆంధ్ర ప్రాంతంలోకి పొడిగించారు. అందువల్ల ఆంధ్రప్రాంతంలో కుడి ఎడమ కాలువల కింద కలిపి 15 లక్షలు ఎకరాలకు పైగా సాగవుతూ ఉంటే తెలంగాణలో ఎడమ కాలువ కింద కనీసం 5 లక్షల ఎకరాలకు కూడా నీరందించడం లేదు.

25. కింది వాక్యాలను పరిశీలించండి.
1) గోపాలకృష్ణయ్య 'విశాలాంధ్ర' అనే పుస్తకాన్ని రచించి విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు
2) 1952లో పుచ్చలపల్లి సుందరయ్య విశాలాంధ్ర అనే పత్రికను ప్రచురించారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : ఆంధ్రప్రాంతంలో జరిగిన ప్రత్యేకాంధ్రోద్యమ కాలం నుంచే విశాలాంధ్ర ఏర్పడలాన్న అభిప్రాయం ఆ ప్రాంత నాయకుల్లో ఉండేది. అయితే తెలంగాణ ప్రాంతం నిజాం ఆధీనంలో ఉన్నందున అది సాధ్యమనే భావన ఉండేది. మొదటిసారి 1938లో మామిడిపూడి వెంకటరంగయ్య ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను విలీనం చేసి విశాలాంధ్రను ఏర్పాటు చేయాలనే భావనను ప్రతిపాదించాడు. వావిలాల గోపాలకృష్ణయ్య 'విశాలాంధ్ర' అనే పుస్తకాన్ని రచించి విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చాడు. పుచ్చలపల్లి సుందరయ్య విశాలాంధ్ర ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లారు. 1952లో పుచ్చలపల్లి సుందరయ్య విశాలాంధ్ర పత్రికను ప్రచురించాడు. అతను 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే పుస్తకాన్ని రచించి, విశాలాంధ్ర ఏర్పాట్లు వల్ల ఇరు ప్రాంతాలకు కలిగే ప్రయోజనాలను ఇందులో వివరించాడు.

26. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సభ్యులైన 12 మందితో గవర్నర్ చందులాల్ మాధవ త్రివేది ప్రమాణ స్వీకారం చేయించారు
2. 1956 అక్టోబర్ 31న చివరి నిజాం అయిన మీర్ ఉస్మాన్ అలీఖాన్ రాజప్రముఖ్ పదవికి రాజీనామా చేశారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : he shute Reorganisation Act-1956ను రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ 1956, ఆగస్టు 31న ఆమోదించాడు. దీని ప్రభావం 1956, నవంబర్ 1న భారతదేశంలో 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పాటు చేశారు. 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంతో రాష్ట్ర ప్రముఖ్ వ్యవస్థ రద్దు అయ్యింది. 1956, అక్టోబర్ 31న చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాజప్రముఖ్ పదవికి రాజీనామా చేశాడు. 1956, నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సభ్యులైన 12 మందితో గవర్నర్ చందులాల్ మాధవ త్రివేది ప్రమాణస్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రిగా ఎవరినీ పేర్కొనలేదు.

27. తెలంగాణ ప్రాంతీయ కమిటీ చైర్మన్ వరుస క్రమంలో మార్చండి.
1) అచ్యుత రెడ్డి 2) హయగ్రీవాచారి
3) చొక్కారావు 4) రాజమల్లు
ఎ) 4-3-2-1 బి) 1-2-3-4
సి) 1-2-4-3 డి) 4-3-1-2
జవాబు – బి

28. కింది వాక్యాలను పరిశీలించండి.
▸▸ అఖిలపక్ష సమావేశం (1969 జనవరి 19)లో తీర్మానించిన సరైన వ్యాఖ్య?
1) తెలంగాణలో నాన్‌ముల్కీ ఉద్యోగుల స్థానాల్లో అర్హత కలిగిన ముల్కీలను నియమిస్తారు
2) ఒకవేళ అర్హత గల ముల్కీలు లభించకపోతే ఆ పోస్టులను ఖాళీగానే ఉంచి అర్హత కలిగిన తెలంగాణ వ్యక్తి లభించిన తర్వాత భర్తీ చేస్తారు
3) తక్షణమే అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలు చేయడానికి ఇద్దరు సీనియర్ అధికారులను నియమిస్తారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ సరైనవే
జవాబు : డి

వివరణ : అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు
1. ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో నియమించిన ఉద్యోగులందరినీ వెనక్కి పంపి వారి స్థానంలో స్థానికులను నియమించాలి. ఈవిధంగా ఉద్యోగాలు కోల్పోయిన ఆంధ్ర ప్రాంతం వారికి వారి ప్రాంతంలో ఉద్యోగావకాశాలు కల్పించాలి.
2. తప్పుడు ముల్కీ సర్టిఫికేట్ల ద్వారా ఉద్యోగాలు సంపాదించిన వారి విషయంలో విచారణ జరిపించాలి.
3. ముల్కీ నిబంధనలను, ప్రభుత్వ విభాగాలకే కాకుండా స్వయం ప్రతిపత్తిగల సంస్థలకు కూడా వర్తించాలి. ఈ నిబంధనల అమలు మరికొంత కాలం పొడిగించడానికి కావాల్సిన చర్యలు వెంటనే తీసుకోవాలి.
4. తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తేల్చాలి.
5. ఉద్యోగస్తుల సీనియారిటీకి సంబంధించిన విషయాల్లో కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాల నిర్ణయాలను వెంటనే అమలు చేయాలి.
6. ఆంధ్ర ప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీసి ఆ నిధులను తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఉపయోగించాలి.
7. రాజధాని హైదరాబాద్ నగరంలో విద్యా వసతులను విస్తరింపజేయాలి.

29. 1956లో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో సంతకాలు చేసినవారిలో నేను ఒకరిని ఆ ఒప్పందాన్ని రాసింది కూడా నేనే. మీరు ఏది రాసినా సంతకాలు పెడతాం అని ఆంధ్ర ప్రతినిధులు అప్పుడు అన్నారు. నాకప్పుడు ఆంధ్రుల మనస్తత్వం, ధోరణి తెలియవు. వారి గురించి అనుభవం నాకు లేదు. తెలిసిఉంటే తప్పకుండా నిబంధనలు పెట్టేవారం. వారి గురించి ఇప్పుడు ప్రజలు నిజాన్ని గుర్తిస్తున్నారు. పెద్ద మనుషుల ఒప్పందంలో ఉన్న అంతరార్థాన్ని, తాత్పర్యాన్ని అర్థం చేసుకోవాలని, కానీ వ్యాఖ్యార్థం, అంతరార్థం ఎప్పుడో పోయాయి. వ్యాఖ్యార్థం తాత్పర్యం లేని ఒప్పందాన్ని మనం ఆధారంగా చేసుకున్నాం అని ఎవరన్నారు?
ఎ) మర్రి చెన్నా రెడ్డి
బి) బెజవాడ రాజగోపాలరెడ్డి
సి) కె వి. రంగారెడ్డి
డి) పై వేవీ కాదు **జవాబు : డి**

వివరణ : 1956లో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో సంతకాలు చేసినవారిలో నేను ఒకరిని. ఆ ఒప్పందాన్ని రాసింది కూడా నేనే. మీరు ఏది రాసినా సంతకాలు పెడతాం అని ఆంధ్ర ప్రతినిధులు అప్పుడు అన్నారు. నాకప్పుడు ఆంధ్రుల మనస్తత్వం, ధోరణి తెలియవు. వారి గురించి అనుభవం నాకు లేదు. తెలిసివుంటే తప్పకుండా మరికొన్ని నిబంధనలు పెట్టేవారం. వారి గురించి ఇప్పుడు ప్రజలు నిజాన్ని గుర్తిస్తున్నారు. పెద్ద మనుషుల ఒప్పందంలో ఉన్న అంతరార్థాన్ని, తాత్పర్యాన్ని అర్థం చేసుకోవాలని పీవీ నరసింహారావు అన్నారు.

30. కింది వాక్యాలను పరిశీలించండి.
1. జీ వో నెం. 36 1969 జనవరి 18, 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంకోసం 1969 జనవరి 20న జీవో 36న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి ఎం టీ రాజు జారీ చేశారు
2. ప్రభుత్వం జీ.వో. 36న విడుదల చేస్తూ, ఈ జీ.వో 'తెలంగాణ రక్షణల అమలు కోసం' అని ప్రకటించింది.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : బి

వివరణ – జీవో నెం 36 1969, జనవరి 18, 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం కోసం 1969, జనవరి 21న జీవో 36ను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి ఎంటీ రాజు జారీ చేశాడు. ప్రభుత్వం ఈ జీవో. 36ను విడుదల చేస్తూ, తెలంగాణ రక్షణ అమలు కోసం అని ప్రకటించింది. జీవో 36లో 1969, ఫిబ్రవరి 28 లోపు నాన్-ముల్కీలను వెనక్కి పంపుతామని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐఎస్‌టీలో....

తిరువనంతపురంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)లో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** యూజీ– బీటెక్ (ఏరోస్పేస్ ఇంజినీరింగ్), బీటెక్ (ఈసీఈ–ఏవియానిక్స్), డ్యూయల్ డిగ్రీ
- **కోర్సుల కాలవ్యవధి:** బీటెక్ నాలుగేండ్లు, డ్యూయల్ డిగ్రీ –ఐదేండ్లు
- **ఎంపిక:** జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోర్ ద్వారా
- **పీజీ కోర్సులు:** ఎంటెక్ (స్ట్రక్చర్స్ డిజైన్, కంట్రోల్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఏరోడైనమిక్స్ అండ్ ఫ్లైట్ మెకానిక్స్ తదితరాలు)
- ఎంపిక, ఫీజు తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 14 (యూజీ), జూన్ 7 (పీజీ)
- **వెబ్‌సైట్:** https://admissions.iist.ac.in

ఐఐసీటీలో...

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో కింది ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 58
- **పోస్టులు:** సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ తదితరాలు
- **ఎంపిక:** వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** జూన్ 11, 12, 13
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in/career

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: అర్థశాస్త్రం, మ్యాథమెటిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ఏప్రిల్ 18 తరువాయి

సి. యత్నదోష అభ్యసన సిద్ధాంతం

అర్థవంతమైన, తార్కికమైన అభ్యసనం ఏది ?

4. సరికాని వాక్యాన్ని గుర్తించండి. (4)
ఎ. విద్యార్థులకు సాధించగలిగే కృత్యాలను మాత్రమే ఇవ్వడం – ఫలిత నియమం
బి. పుట్టిన వెంటనే శిశువు వర్ణమాలను నేర్చుకోలేడు – సంసిద్ధతా నియమం
సి. సాధనమున పనులు సమకూరు ధరలోన – అభ్యాస నియమం
డి. మనస్సు ఉంటే మార్గం ఉంటుంది – ఫలిత నియమం
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) డి

5. కింది వాటిలో సరైనది గుర్తించండి. (1)
1. ఏదైనా ఒక రాగాన్ని పదేపదే పాడుతూ ఉంటే వినడానికి వినసొంపుగా ఉంటుంది
2. సైకిల్ తొక్కడం నేర్చుకున్న తర్వాత పదేపదే తొక్కుతూ ఉంటే, దానిలో నైపుణ్యం పొందవచ్చు. అనే వాక్యాలను సమర్థించే నియమం ?
1) ఉపయోగ నియమం
2) సంతృప్తి నియమం
3) నిరుపయోగ నియమం
4) అసంతృప్తి నియమం

6. కింది వాక్యాలను గమనించండి. (3)
(1) 'అర్చన' తనకిచ్చిన సమస్యల్లో 5 సమస్యలను సాధించి, 6వ సమస్యను రాకపోయినా చేయడానికి ప్రయత్నించడం
(2) 'అంకిత్' తనకిచ్చిన సమస్యల్లో 4 సమస్యలు సాధించలేకపోయేసరికి 5వ సమస్య సాధించగలిగేదైనా సరే సాధించడానికి 'అంకిత్' ప్రయత్నించ కపోవడాన్ని సూచించే నియమాలు వరుసగా?
1) అసంతృప్తికర, సంతృప్తి నియమం
2) ఉపయోగ, అసంతృప్తికర నియమం
3) సంతృప్తి, అసంతృప్తికర నియమం
4) నిరుపయోగ, సంతృప్తి నియమం

7. క్రికెట్‌లో ఎక్కువ వరల్డ్‌కప్‌లు గెలిచిన ఆస్ట్రేలియా 2019లో కూడా గెలవాలని ఎలా ఆడిందో, క్రికెట్ పుట్టినిల్లు అయిన ఇంగ్లండ్ మొదటిసారి ఎలాగైనా కప్ గెలవాలని అంతే బాగా ఆడి కప్ గెలవడాన్ని సూచించే నియమం ఏది? (2)
1) బహుళ ప్రతిస్పందన నియమం
2) ప్రేరణ కారక నియమం
3) పాక్షిక చర్య నియమం
4) సామీప్యతా / సంసర్గ నియమం

8. 'అశోక్' అనే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గ్రీనిచ్ సమయం బోధించేటప్పుడు ఒకే కాలానికి వేర్వేరు సమయాల వివరాలు, అవి అలా ఎందుకు ఉంటాయనేది కలిపి తెలియజేయడానికి సూచించే నియయం? (4)
1) సారూప్య / సాదృశ్య నియమం
2) సామీప్యతా / సంసర్గ నియమం
3) కాలవ్యవధి నియమం
4) సంబంధిత నియమం

9. 'వంశీ' అనే విద్యార్థికి 6వ తరగతిలోని అన్ని సబ్జెక్టుల్లో తెలుగు అంటే చాలా ఎక్కువగా ఇష్టపడటం వల్ల తెలుగు సబ్జెక్ట్‌పై పట్టు సాధించడాన్ని సూచించే నియమం ఏది? (3)
1) బహుళ ప్రతిస్పందన నియమం
2) ప్రేరణ కారక నియమం
3) పాక్షిక చర్య నియమం
4) సారూప్య/ సాదృశ్య నియమం

10. కింది వాక్యాలను గమనించండి. (2)
1. టైప్ నేర్చుకున్న పిల్లవాడు కంప్యూటర్ కీబోర్డు సులభంగా నేర్చుకోవడం
2. బ్లాక్‌బోర్డ్ అనగానే చాక్‌పీస్ గుర్తుకు రావడాన్ని సూచించే నియమాలు వరుసగా?
1) సంబంధిత నియమం, సారూప్య/ సాదృశ్య నియమం
2) సారూప్య/ సాదృశ్య నియమం, సామీప్యత/ సంసర్గ నియమం
3) సామీప్యత/ సంసర్గ నియమం, సారూప్య/ సాదృశ్య నియమం
4) సారూప్య/సాదృశ్య నియమం, పాక్షిక చర్యా నియమం

డి. అంతరదృష్టి, ప్రత్యక్ష అభ్యసన సిద్ధాంతాలు

1. 'ఆశిష్' అనే విద్యార్థి రాత్రివేళ ఆకాశంలో నక్షత్రాలను, చందమామను విడివిడిగా కాకుండా మొత్తంగా కలిపి చూస్తూ అమితమైన ఆనందాన్ని పొందడంలో దాగి ఉన్న అభ్యసన వాదం ఏది? (3)
1) ప్రవర్తన / సంసర్గ వాదం
2) నిర్మాణాత్మక వాదం
3) గెస్టాల్ట్ / సమగ్రాకృతి వాదం
4) పరిశీలనా వాదం

2. 'ఆర్కిమెడిస్' స్నానం చేసే తొట్టెలో



మునిగినప్పుడు, తొలిగిపోయిన నీటిని చూసి హఠాత్తుగా వచ్చిన ఆలోచనతో ప్రతిస్పందించిన ఆర్కిమెడిస్ నియమం ఏ అభ్యసనాన్ని సూచిస్తుంది? (2)
1) శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం
2) అంతర దృష్టి అభ్యసనం
3) కార్యసాధక నిబంధన సిద్ధాంతం
4) యత్నదోష అభ్యసన సిద్ధాంతం

3. శిశువు ప్రత్యక్షం చేసుకొనే ప్రతి అనుభవం మెదడులో వేర్వేరుగా నిక్షిప్తం కావు. పాత, కొత్త అనుభవాలు సంసర్గం చెంది స్మృతి పథవ్యవస్థగా ఏర్పడుతుందని తెలిపినవారు? (4)
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహెలర్ 4) కోఫ్‌కా

4. కింది వాటిలో 'అంతరదృష్టి అభ్యసనానికి' చెందిన ప్రవచనాలను గుర్తించండి. (2)
ఎ. రవి – పులి బొమ్మను చూసి భయపడటం
బి. గోపి – తాజ్‌మహల్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించడం
సి. కుమార్ – తన తండ్రి వలె ఆలోచించడం
డి. రాజు – సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణ చేయడం
1) ఎ, బి, డి 2) డి
3) బి, సి 4) సి, డి

5. కింది వాటిలో 'అంతరదృష్టి అభ్యసనం' అనేది? (4)
1) తార్కికమైనది కాదు కానీ యాంత్రిక మైనది
2) అర్థవంతం కాదు కానీ తార్కికమైనది
3) యాంత్రికమైనది, తార్కికమైనది
4) అర్థవంతమైనది, తార్కికమైనది

6. కింది వాటిలో అంతరదృష్టి అభ్యసన సిద్ధాంతం లక్షణం కానిది? (2)
1) అభ్యాసం, పునరావృతం అవసరం అభ్యసనానికి ఎక్కువ ఉండదు
2) అభ్యసనం, అభ్యాసం పునరావృతాలపై ఆధారపడి ఉంటుంది
3) ఇది సంశ్లేషణాత్మకమైనది
4) సంజ్ఞానాత్మక, మానసిక, శాబ్దిక అభ్యసనం జరగడానికి ఉపయోగపడుతుంది

7. కింది వాటిలో అంతరదృష్టి అభ్యసనం జరిగే విధాన వరుసక్రమాన్ని గుర్తించండి. (3)
1) ప్రత్యక్షం – ప్రత్యక్ష పునర్‌వ్యవస్థీకరణ – ఏకాగ్రత – అవధానం – అంతరదృష్టి
2) ప్రత్యక్ష పునర్‌వ్యవస్థీకరణ – ప్రత్యక్షం – ఏకాగ్రత – అవధానం – అంతరదృష్టి
3) ఏకాగ్రత – అవధానం – ప్రత్యక్షం – ప్రత్యక్ష పునర్‌వ్యవస్థీకరణ – అంతరదృష్టి
4) అవధానం – ప్రత్యక్షం – ఏకాగ్రత – అంతరదృష్టి – ప్రత్యక్ష పునర్‌వ్యవస్థీకరణ

8. కింది వాటిలో అంతరదృష్టి అభ్యసనాన్ని సూచించని వాక్యాన్ని గుర్తించండి. (4)
1) ఇది సంక్లిష్టమైన అభ్యసన విధానం
2) అభ్యసనం మెరుపులా మెరిసే మెదడులోని ఆలోచన వల్ల తటాలున జరుగుతుంది
3) అభ్యసనం ఒక కచ్చితమైన ప్రయత్నం వల్ల జరుగుతుంది
4) అభ్యసనం క్రమంగా, నెమ్మదిగా కొనసాగుతుంది

9. కింది వాటిలో సరైనవి గుర్తించండి. (1)
1) రాణి తన తల్లి వలె అందంగా ముగ్గులు వేయడం – అనుకరణ అభ్యసనం
2) కుక్క కరిచిన అనుభవంతో చరణ్, కుక్కలకు ఎప్పుడూ దూరంగా ఉండటం – జ్ఞానేంద్రియ చలన అభ్యసనం
3) వాణి గణితంలోని అర్థమెటిక్ ప్రశ్నలను సులభంగా సాధించడం – యత్నదోష అభ్యసనం
1) 1, 2 2) 2, 3
3) 3, 1 4) 3

10. 'కర్ట్ కోఫ్‌కా' కు సంబంధించి సరికాని ప్రవచనాన్ని గుర్తించండి. (3)
1) కోఫ్‌కా ప్రత్యక్షం మీద ఎక్కువ పరిశోధనలు చేశారు
2) కోఫ్‌కా ప్రత్యక్ష అభ్యసన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు
3) కోఫ్‌కా మెజర్‌మెంట్స్ ఆఫ్ ఇంటెలిజెన్స్ గ్రంథాన్ని రచించారు
4) వర్థిమర్, కోహెలర్‌లతో కలిసి ఫ్రాంక్‌ఫర్ట్ యూనివర్సిటీలో పనిచేశారు

ఇ. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం

1. వైగోట్స్కీ ప్రకారం పిల్లలు... (4)
1) అంతరదృష్టి ద్వారా నేర్చుకుంటారు
2) అనుకరణ ద్వారా నేర్చుకుంటారు
3) పునర్బలనం ఇచ్చినప్పుడే నేర్చుకుంటారు
4) పెద్దలు, సమవయస్సు వారితో ప్రతిచర్యలు జరపడం వల్ల నేర్చుకుంటారు

2. కింది వాటిలో 'వైగోట్స్కీ' సిద్ధాంతం సూచించిన ప్రవచనం ఏది? (3)
1) తనకన్నా తక్కువ ప్రజ్ఞాలబ్ధి వారితో కలిసి పిల్లలు ఎక్కువగా అభ్యసించగలరు
2) ప్రతివ్యక్తికి వైయక్తిక నియోజనాలు ఇవ్వడం
3) భాగస్వామ్యయుత సమస్యాపరిష్కారం
4) ప్రారంభంలో వివరణ ఇచ్చిన తదుపరి కఠిన సమస్యలు సాధించినప్పుడు పిల్లలు ఏ విధంగానై